సర్పంచ్ దాతృత్వం ..రూ.2 లక్షలతో శ్రీరామ రచ్చబండ నిర్మాణం

విశాలాంధ్ర- కలువాయి : కలువాయి మండలంలోని చీపినాపి గ్రామం నందు శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా గ్రామ సర్పంచ్ అయిన గోపిదేశి పెంచలయ్య సొంత నిధులుతో రెండు లక్షల రూపాయల ఖర్చు చేసి శ్రీరామ రచ్చబండ నిర్మించారు, గ్రామ ప్రజలు, ముదిరాజులు, గ్రామ సర్పంచును, ఘనంగా సత్కరించారు.

విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

బుధవారం 16, ఏప్రిల్ -2025 4 పేజీలు

అమరావతిలో రెండో విడత భూసమీకరణపై

ఇంకా నిర్ణయం తీసుకోలేదు : మంత్రి నారాయణ

విశాలాంధ్రబ్యూరోనెల్లూరు:అమరావతిలో మరోసారి భూసమీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఐదువేల ఎకరాల్లో ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ నిర్మాణం చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారన్నారు. దానికోసం భూమి అవసరం ఉందన్నారు.అయితే ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే రైతులు నష్టపోతారనే విషయాన్ని స్థానిక ఎమ్మెల్యేలు తన దృష్టికి తీసుకువచ్చినట్లు మంత్రి చెప్పారు.రాజధానిలోని అనంతవరంలో గ్రావెల్ క్వారీలను మంత్రి నారాయణ పరిశీలించారు.ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ మంగళగిరి, తాడేపల్లి,గుంటూరు, విజయవాడను కలిపి త్వరలో మెగాసిటీ ఏర్పాటు చేయాలనే ఆలోచనతో సీఎం ఉన్నారని మంత్రి తెలిపారు.అందుకే అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ చెప్పారు.ల్యాండ్ ఎక్విజిషన్ ద్వారా భూములు తీసుకుంటే కేవలం రిజిస్ట్రేషన్ ధరలో రెండున్నర రెట్లు మాత్రమే ఎక్కువ వస్తుందనిఅలా కాకుండా ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకుంటే రైతులకు ప్రయోజనం ఉంటుందన్నారు.రైతులు కూడా ల్యాండ్ పూలింగ్‌ను కోరుకుంటున్నారన్నారు. భూసమీకరణ ద్వారా ఎయిర్ పోర్ట్ కోసం ముప్పై వేల ఎకరాలు సమీకరించాల్సి ఉంటుందన్నారు.వీటిలో రైతులకు రిటర్నబుట్ ప్లాట్లు ఇవ్వగా మిగిలిన భూముల్లో రోడ్లు,డ్రెయిన్లు,ఇతర మౌళిక వసతుల కోసం మరికొన్ని వేల ఎకరాలు అవసరం ఉంటుందన్నారు.ఇవన్నీ పోగా ఇంకా ఐదు వేల ఎకరాలు మాత్రమే మిగులు తుందన్నారు. అందుకే ల్యాండ్ పూలింగ్ ద్వారా ఎక్కువ భూమి తీసుకోవాల్సిఉంటుందన్నారు. అయినప్పటికీ ప్రస్తుతం ఎయిర్ పోర్ట్ విషయంలో భూసమీకరణ లేదా భూసేకరణ అనేది ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసారు.అమరావతి నిర్మాణం కోసం 2015లో కేవలం 58 రోజుల్లోనే రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమిని పూలింగ్ ద్వారా ఇచ్చారనే విషయాన్ని మంత్రి గుర్తు చేసారు.గత ప్రభుత్వం రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేసారు.పనులు మధ్యలో నిలిపివేసిన నాటి ప్రభుత్వం.అప్పటి టెండర్లను కూడా రద్దు చేయకపోవడంతో న్యాయ సమస్యలు

2

రెక్కాడినా.. డొక్కాడని వైనం..!

నాలుగు నెలలుగా అందని ఉపాధిహామీ కూలీ.

ఆందోళనలో కూలీలు.

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: గ్రామాలలో నివసించే ప్రజలు ఎక్కువ శాతం మంది రైతు కూలీలుగా పని చేస్తున్నారు. చాలీ చాలని కూలీతో ఒక పూట తిని తినక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చాలా వరకు గ్రామాల్లో నివసించే ప్రజలు బతుకుతెరువు కోసం ఇతర రాష్ట్రలకు వలసలు పోతున్నారు.

వామపక్షాల ఆందోళనతో ఉపాధిహామీ పథకం.

అలాగైనా గ్రామాల ప్రజల సమస్యను పరిష్కరించాలని కృత నిశ్చయంతో వామపక్ష పార్టీలు 2009వ సంవత్సరంలో అప్పట్లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌తో పోరాడి మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశ పెట్టేలా చర్యలు తీసుకుంది. గ్రామాల్లో నివచించే ప్రజలు బతుకు తెరువు కోసం వారు నివచించే ప్రాంతాలలోనే 100 రోజులు పనిదినాలను ప్రభుత్వం కల్పించి గ్రామ ప్రజలు వలసలు బాట పట్టకుండా చేయడమే ఈ పథకం ఉద్దేశ్యం. వలేటివారిపాలెం మండలంలో మొత్తం

2

పోలీసులకు చిక్కకుండా పారిపోవడంలో కాకాణి నంబర్ 1 :ఎంఎల్‌ఏ సోమిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:తప్పులు చేశాడు కాబట్టేపిరికిపందలాకాకాణి పారిపోయాడు.అంతర్జాతీయ నేరస్తులు దొరుకుతున్నారు.కానీ కాకాణి చిక్కడం లేదు. కాకాణి లాంటి వ్యక్తి జిల్లా అధ్యక్షుడిగా ఉన్నందుకు వైసీపీ నేతలందరూ సిగ్గుపడాలని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శించారు.ఒకపనికి మాలినోడిని, పట్టపగలు దొంగతనాలు చేసి తప్పించుకుని తిరిగేవాడిని వెనకేసు కొస్తారాగోవర్ధన్ రెడ్డి వాడే భాషను ఎవరైనా మీపై మాట్లాడితేబాగా మాట్లాడారని చప్పట్లు కొడతారా? అని సోమిరెడ్డి ప్రశ్నించారు.తోడేరు రెడ్డికి సంబంధం లేకుండానే పొరుగూరు వరదాపురంలో వేల కోట్ల విలువైన క్వార్ట్జ్ అక్రమ మైనింగ్ జరిగిందంటారా?నెల్లూరు రాజకీయాల్లో కాకాణి లాంటి వ్యక్తి ఉండటం మనందరి ఖర్మ,నెల్లూరులో కోర్టు వాయిదాకు హాజరైన సందర్భంగా మీడియాతో సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డిమాట్లాడూతుకరోనా విపత్తు సమయంలో ఆనందయ్య ఆయుర్వేదం మందును వెబ్ సైట్ ద్వారా అమ్మకానికి ఉంచిన నర్మదరెడ్డి నాపై పెట్టిన కేసుకు సంబంధించి ఈ రోజు కోర్టుకు హాజరయ్యాను కేసు విచారణ వచ్చేవారానికి వాయిదా పడింది.అప్పట్లోనే ఆనందయ్యతో పాటు ఆయన కుమారుడు తాము ఆయుర్వేదం మందుకుఅమ్మకానికి పెట్టలేదని,ఆ వెబ్ సైట్ తో సంబంధం లేదని ఖండించారు నాపై నర్మద రెడ్డి చేత కాకాణి గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం పోర్టు స్టేషన్‌లో కేసు పెట్టించారు.ఇటువంటివి నాపై 18 కేసులు ఉన్నాయన్నారు. నెల్లూరు నుంచి పరారైన తర్వాత హైదరాబాద్ లో మీడియాతో

అదే విధంగా మాట్లాడాడు. ఏదో కొంప మునిగిపోయిందని ప్రెస్ మీట్ల మీద ప్రెస్ మీట్లు పెడుతున్న వైసీపీ ఇన్ చార్జిలకు, ఎంపీ,ఎమ్మెల్సీలకు సమాధానంగా ఈ విషయాలు చెబుతున్నా. ఆనందయ్య ఆయుర్వేదం మందును అమ్మకానికి పెట్టిన సమయంలో నేను మాట్లాడిన ప్రెస్ మీట్ వీడియో మీడియా ప్రతినిధులందరి దగ్గర ఉంది. నేనుఏమైనా తప్పుమాట్లాడానా చూడండి. ఆరోజునాతల్లిని,తండ్రినిదూషించాడు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీ గురుమూర్తి, మిగిలిన వైసీపీ

2

ధాన్యం కొనుగోలులో కోవూరు నియోజకవర్గం సరికొత్త రికార్డు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నీరు అందుతుందో లేదో తెలియదు.. సకాలంలో విత్తనాలు అందవు.. పంట చేతికివచ్చినా ఎక్కడ ఎవరికి అమ్మాలో అర్థంకాదు అమ్మినా దళారుల చేతిలో చిక్కి నష్టాలు చవి చూడటం తప్పని పరిస్థితి. ఇది గత 5 ఏళ్లలో కోవూరు నియోజకవర్గంలో అన్నదాతల దయనీయ స్థితి. నిత్యం సమస్యల వలయంలోనే పంటను పండిస్తూ నష్టాలతో సహవాసం చేసేవారు. కానీ నేడు పరిస్థితి మారింది. కోవూరు నియోజకవర్గానికి ప్రశాంతమ్మ ఎమ్మెల్యే అయ్యాక అన్నదాతల జీవితాల్లో మార్పు కనిపిస్తోంది. నవ్యమైన ఆలోచనలు, స్పష్టమైన ప్రణాళికలతో రైతులకు దన్నుగా నిలుస్తూ రైతుల ముఖాల్లో సంతోషం నింపుతోంది. కోవూరు డెల్టా ప్రాంతంలో వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నవారు. ఇచ్చిన హామీల మేరకు ఎమ్మెల్యే అయిన వెంటనే కోవూరు నియోజకవర్గవ్యాప్తంగా అనేక పనులు చేపట్టి రైతుల అవస్థలు తొలగించారు.

ధాన్యం కొనుగోలులో రికార్డు:-ఇటీవల జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ముమ్మరంగా ప్రారంభమైన ధాన్యం సేకరణ కోవూరు నియోజకవర్గంలో రికార్డులు సృష్టించింది. ఇటీవలవరకు జిల్లా వ్యాప్తంగా 83 వేల టన్నుల ధాన్యం సేకరించగ ఒక్క కోవూరు నియోజకవర్గంలోనే దాదాపు 38 వేల టన్నుల ధాన్యం సేకరించారు అధికారులు. అంటే దాదాపు 46శాతం ధాన్యం అతితక్కువ కాలంలో సేకరించారు.ఇక మండలాల వారీగా చూస్తే అత్యధికంగా విడవలూరు మండలంలో రైతుల నుంచి 11244 టన్నుల ధాన్యం సేకరించగా.. కోవూరు మండలంలో 10800 టన్నులు, కొడవలూరు మండలంలో 8500 టన్నులు, బుచ్చి మండలంలో 4500 టన్నులు, ఇందుకూరుపేట మండలంలో 2500 టన్నుల ధాన్యం సేకరించారు. అతితక్కువ కాలంలో ఇంతపెద్ద మొత్తంలో ధాన్యం సేకరించిన దాఖలాలు లేవని, ఇందంతా ఎమ్మెల్యే ప్రశాంతమ్మ చొరవతోనే సాధ్యమవుతోందని అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పక్కా ప్రణాళికతో:ఎమ్మెల్యే ప్రశాంతమ్మ గెలిచిన వెంటనే పంట కాలువల్లో పూడిక తీయించే బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. నియోజకవర్గపరిధిలోవ్యవసాయ పనులు ప్రారంభం కాకముందే విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సొంత నిధులు వెచ్చించి ప్రత్యేక యంత్రాలు ఏర్పాటు చేయించి. అన్ని మండలాల్లో సాగునీటి కాలువలను బాగుచేయించి నీరు సాఫీగా చివరి ఎకరా వరకు చేరేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగారు. 2023లో పంట కాలువలు సరిగా లేకపోవడం వల్ల పొలాల్లోకి నీరు చేసి పంట నష్టం జరిగిన దాఖలాలు ఉండగా2025లో ఒక్క ఎకరా కూడా నష్టపోకపోవడం ప్రశాంతమ్మ ముందు చూపుకు నిదర్శనం అని రైతులు కొనియాడుతున్నారు.రైతుల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రశాంతమ్మ.. నిత్యం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలకు పరిష్కారం చూపారు. జిల్లాలో పంట చేతికి రాకముందే ముందు జాగ్రత్త చర్యగా జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తిక్‌ని కలిసిన ప్రశాంతమ్మ కోవూరు రైతులకు సంబంధించి

2

కోవూరు నియోజకవర్గం సరికొత్త రికార్డు

(మొదటి పేజీ తరువాయి)
చేపట్టాల్సిన చర్యలను వివరించారు. అలాగే జిల్లా పర్యటనకు వచ్చిన సివిల్ సప్లై మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి పలు అంశాలను తీసుకువెళ్లి కొనుగోలు వేగవంతం చేయాలని నాడు కోరారు. అలాగే అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో విజయవాడలో జిల్లా మంత్రులతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ తో రెండు సార్లు భేటీ అయి.. పరిస్థితులను వివరించారు. కలెక్టర్ రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా భేటీ అయి ధాన్యం కొనుగోలు సమస్యలను పరిష్కరించారు. ఇలా అన్నింటా నిరంతరం పర్యవేక్షణ, పక్కా ప్రణాళికతో ముందుకు సాగిన ప్రశాంతమ్మ.. చివరకు రైతుల జీవితాల్లో ఎప్పుడూ లేని సంతోషాన్ని నింపారు. ధాన్యం కొనుగోలులో నియోజకవర్గాన్ని అగ్రస్థానంలో నిలిపారు.

రెక్కాడినా.. డొక్కాడని వైనం..!

(మొదటి పేజీ తరువాయి)
21 పంచాయతీలున్నాయి. ఈ పంచాయతీ లలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఎక్కువ శాతం ఉపాధిహామీ పనులకు పోతుంటారు. కానీ వీరంతా రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలు ఉపాధిహామీ పథకం ద్వారా వచ్చే డబ్బులతోనే వారి జీవనం గడుస్తుంది.

నాలుగు నెలలు గడిసినా అందని కూళి డబ్బు :
ఉపాధిహామీ పనులకు సంబందించిన కూలీ డబ్బు వారానికి ఒక రోజు వస్తే కూలీలకు కొంత ఉపశమనం కలుగుంది కానీ కూళీలు పని చేసిన డబ్బులు సుమారు నాలుగు నెలలు కాలం గడుస్తున్నప్పటికీ కూలీ డబ్బులు రాకపోవడంతో వారు ఆందోళన చెందుతున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలతో ఒక పక్క అల్లాడుతుంటే తిండిగింజలు కొనడానికి కూడా చేతిలో డబ్బులు లేక వడ్డీలకు అప్పులు చేసి కుటుంబాలను పొంచించు కోవలసిన పరిస్థితి ఏర్పడిందని ఉపాధి కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు స్పందించాలి :
ఇకనైనా సంబందిత అధికారులు వెంటనే స్పందించి బకాయిలు ఉన్న ఉపాధి కూలీ డబ్బులు వెంటనే వచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధిహామీ కూలీలు కోరుకుంటున్నారు.

కూలీ బకాయిలు వాస్తవమే :
జనవరి నుండి ఇప్పటి వరకు పని దినాలకు సంబందించి కూలీ డబ్బులు బకాయిలు ఉన్న విషయం వాస్తవమే. పై అధికారులకు నివేదికను పంపించి కూలీ డబ్బులు త్వరగా వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము.

ఏపీపీ. దయాసాగర్.

ఉపాధి హామీలో భారీ అక్రమాలు
ఇద్దరు టీఏలు ఒక ఈసీ సస్పెండ్
వరికుంటపాడు మండల ఉపాధిహామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక లో వెలుగు చూసిన భారీ అక్రమాలు జరిగాయి. రూ.11,18,776 అవినీతిని గుర్తించిన డ్వామా పీడీ గంగాభవాని, రికవరికి ఆదేశించారు.సిబ్బంది తీరు పై పీడీ ఆగ్రహం, ఇద్దరు టి ఏ లు, ఒక ఈసీ ని సస్పెండ్ చేసినట్లు ఆమె తెలిపారు.

ఇంకా నిర్ణయం తీసుకోలేదు : మంత్రి నారాయణ

(మొదటి పేజీ తరువాయి)

రాకుండా వాటినన్నింటిని పరిష్కరించాల్సి వచ్చిందిదీనికోసం 8 నెలల సమయం పట్టిందన్నారు. అయితే ప్రస్తుతం రాజధానిలో పనులు ప్రారంభమయినట్లు మంత్రి తెలిపారు.మొత్తం 68 పనులకు సంబంధించి 42360 కోట్ల విలువైన పనులకు టెండర్లు పూర్తయ్యాయి.ఈ పనులన్నీ ఇప్పటికే ప్రారంభం అయ్యాయి. నిర్మాణానికి సంబంధించి అవసరమైన గ్రావెల్ కోసం గనుల శాఖ 851 ఎకరాలు సీఆర్డీయే కు కేటాయించిందన్నారు. మంత్రి నారాయణ. గతంలో అనంతవరం కొండను సీఆర్డీయే కు కేటాయించారన్నారు. అయితే గత ప్రభుత్వంలో 8 మీటర్ల లోతు వరకూ తవ్వేశారని అన్నారు. అయితే డ్రోన్ సర్వే ద్వారా ఎంత లోతు వరకూ తవ్వారనే దానిపై స్పష్టత తీసుకుంటా మన్నారు.ఇక్కడ ఖాళీగా ఉన్న భూమిని కూడా ఏదొక అవసరానికి ఉపయోగం చాలని చూస్తున్నా మన్నారు.రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఇప్పుడిప్పుడే ఊపందుకుం టున్నాయన్నారు మంత్రి నారాయణఒక నిర్దిష్ట కాలపరిమితితో పనులు పూర్తి చేసేలా ముందుకెళున్నామన్నారు. ఏడాదిలో అధికారుల నివాస భవనాలు పూర్తిచేస్తామన్నారు.ఏడాదిన్నరలో ట్రంక్ రోడ్లు,రెండున్న రేళ్లలో లేఅవుట్ రోడ్లు,మూడేళ్లలో ఐకానిక్ భవనాలు పూర్తి చేస్తామని నారాయణ చెప్పారు.

ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

విశాలాంధ్ర-కలువాయి: మండల కేంద్రంలోని కలువాయి గ్రామంలో పంటల సాగు లో వరికి బదులు ప్రత్యమ్యయ పంటలు అయినటువంటి మినుము ,పెసర సాగు చేసుకోవాలని రైతులకు సూచనలు సలహాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.ప్రతాప్, వ్యవసాయ సహాయకులు మేఘన, ప్రియాంక, గ్రామరైతులు పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం మాలలపై కక్ష సాధింపు చర్యలే

తక్షణం ఉపసంహరించుకోవాలి..
మాల సంఘాల జేఏసీ డిమాండ్

విశాలాంధ్ర-కందుకూరు:2024 ఆగష్టు 1 న సుప్రీం కోర్టు ఎస్. సి. క్లాసిఫికేషన్ స్టేట్ చేసుకోవచ్చు అని సలహా ఇచ్చింది. ఎస్ సి లలో అత్యంత వెనుకబడి ఇప్పటికీ రిజర్వేషన్ ఫలాలు అందుకోని వారికి రిజర్వేషన్స్‌లో ఎక్కువభాగం ఇచ్చి వారు మరింతగా అభివృద్ధి చెందేలా చర్యలు తీసుకోవాలని సూచన చేసింది. కొత్తగా ఎస్సి జనాభా, ఎంపీరికల్ డేటా తీసుకోవాలని నొక్కి చెప్పింది. లేకపోతే ఖచ్చితంగా న్యాయవ్యవస్థ జోక్యం చేసుకుని రాజకీయలబ్ధి కోసం చేసే ఏ వర్గీకరణ అయినా రద్దు చేయవలసి వస్తుందని హెచ్చరించింది.కానీ మొదటి నుంచి మాలలపై కక్ష పెంచుకున్న కూటమి ప్రభుత్వం సుప్రీం కోర్టు వారి సూచనలను లెక్క చేయకుండా తప్పుడు జనాభా లెక్కలతో తప్పుడు సమాచారంతో తమ ఓటు బ్యాంక్‌గా ఉన్న మాదిగలకు మేలు చేసి వారు శాశ్వతంగా తమ ఓటు బ్యాంక్‌గా ఉండేలా కుటిల పన్నాగం పన్ని వర్గీకరణకు ఆర్డినెన్స్ చేసి మాలలపై విషం చిమ్మింది. ఉషా మెహెరా కమిషన్ నివేదిక ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో మాల మాదిగలు సమాన స్థాయిలో అభివృద్ధి చెందారని స్పష్టంగా చెప్పింది. 59 ఎస్సి కులాల్లో మిగిలిన 57 కులాలకు రిజర్వేషన్స్ ఎక్కువ ఇవ్వాలని చెబితే టీడీపీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆ 57 కులాలకు కేవలం ఒక్క శాతమే ఇచ్చి బాగా అభివృద్ధి చెందిన మాదిగలకు ఆకారణంగా అర్హతలేక పోయిన ఎక్కువశాతంరిజర్వేషన్స్ ఇచ్చి పూర్తిగా వెనుకబడిన వారి నోట్లో మట్టి కొట్టింది. అన్ని కులాలకన్నా అధిక శాతం ఉన్న మాలలకు చంద్రబాబు కుట్ర తో తక్కువ కేటాయించి మాలల ఉసురు పోసుకున్నాడు.సుప్రీం కోర్టు బీజేపీ కనుసన్నల్లో తీర్పు ఇచ్చినట్లు వర్గీకరణ వాదులే పబ్లిక్ గా చెబుతున్నారు. 341 ఆర్టికల్ పక్కనపెట్టి సుప్రీం కోర్టు రాజ్యాంగ విరుద్ధమైన సూచనలు చేసి అప్పటి ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్ ఎస్సిలపై పగ సాధించారు. చంద్రబాబు బీజేపీ కాంగ్రెస్ దళితులకు తీవ్ర అన్యాయం చేసి తమ అగ్రకులాల అధికారాన్ని శాశ్వతం చేసుకునే దుర్మార్గపు ఆలోచనలు చేశారు.రిజర్వేషన్స్ శాతం పెంచమని, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ ఇవ్వమని భూములు పరిశ్రమలు పంచమని దళితులు డిమాండ్ చేస్తే పెడ చెవిన పెట్టిన చంద్రబాబు ప్రభుత్వం కర్కశంగా అన్నతమ్ములైన మాల మాదిగల మధ్య శాశ్వతమైన చిచ్చు పెట్టి వారి భవిష్యత్ ఆశలపై నిప్పులు పోస్తూ చట్టం ముందు ఏమాత్రం నిలబడలేని ఆర్డినెన్స్ దొడ్డిదారిన తెచ్చింది.ఉభయ సభల్లో ఆమోదంప చేసుకోలేక ఛతికిల పడ్డ కూటమి ప్రభుత్వం దొడ్డిదారి పద్ధతుల ద్వారా ఆర్డినెన్స్ తెచ్చి మాలల మిగిలిన 57 ఉప కులాల జీవితాలతో విషక్రీడ ఆడుతూ ఏమాత్రం అర్హత లేని మాదిగలకు రిజర్వేషన్స్ లో సింహభాగం మాదిగలకు కట్టబెట్టింది.మాలలపై పగబట్టిన తెలుదేశం కూటమి ప్రభుత్వానికి మాలలు మిగిలిన 57 ఉపకులాలు శాశ్వత రాజకీయ సమాధి కట్టడం ఖాయం. ఎదుకంటే మాల కులమే అన్ని కులాలకన్నా మేజర్ కులము ఈ రాష్ట్రంలో. మాలలు మిలిటెంట్ పోరాటాలు నిర్మించి దళిత వ్యతిరేక కూటమి ప్రభుత్వం పై ఏపీ లో, కాంగ్రెస్ దుష్ట పన్నాగాలపై తెలంగానాలో వర్గీకరణ భూతాన్ని మోస్తున్న పాలక వర్గాలను అధికారంనుంచి గుంజి లాగి పడ వే యడం ఖాయమని మాల సంఘాల రాష్ట్ర జేఏసీలు హెచ్చరిస్తున్నాయి.ఇప్పటికైనా రెండు ప్రభుత్వాలు బేషరతుగా వర్గీకరణ చట్టాలను ఆర్డినెన్స్ ను ఉపసంహరించు కోవాలని లేని పక్షంలో మల్లు లైన మాలలు వీధిపోరాటాలు న్యాయపోరాటాలతో ఈ ప్రభుత్వాలకు రాజకీయ సమాధి కడతామని తీవ్రంగా హెచ్చరించారు.

అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 25 వరకు పొడిగింపు.

కలెక్టర్ ఓ ఆనంద్

విశాలాంధ్ర -నెల్లూరు (కలెక్టరేట్) :అగ్నివీర్ రిక్రూట్‌మెంట్ 2025-26 కోసం దరఖాస్తుల ఆహ్వానిస్తూ అభ్యర్థుల కోసం రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 10 నుంచి ఏప్రిల్ 25 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నివీర్స్‌లోని వివిధ కేటగిరీలలోకి రిక్రూట్‌మెంట్ కోసం రిజిస్ట్రేషన్ www.joinindianarmy.nic.in ద్వారా చేయవచ్చునని, రిజిస్ట్రేషన్ చివరి తేదీ 25 ఏప్రిల్ 2025 అని, ఒక అభ్యర్థి ఇప్పుడు అగ్నివీర్‌లో రెండు వేర్వేరు కేటగిరీల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన చెప్పారు. ఆన్‌లైన్ కామన్ ఎంట్రన్స్ ఎగ్జామ్ ని తొలిసారిగా తెలుగుతో సహా 13 భాషల్లో నిర్వహిస్తున్నారన్నారు. ఎన్‌సీసీ ఏ, బీ, సీ సర్టిఫికేట్ హెూల్డర్లు , అన్ని కేటగిరీలకు మెరిటోరియస్ క్రీడాకారులకు , అగ్నివీర్ టెక్నికల్ కేటగిరీకి ఐటిఐ డిప్లొమా అర్హత పొందిన అభ్యర్థులకు కూడా బోనస్ మార్కులు ఇవ్వబడతాయని తెలిపారు. నెల్లూరు జిల్లాకు చెందిన ఆసక్తిగల అభ్యర్థులందరూ అగ్నివీర్ జనరల్ డ్యూటీ, అగ్నివీర్ టెక్నికల్ , అగ్నివీర్ ఆఫీస్ అసిస్టెంట్, అగ్నివీర్ స్టోర్ కీపర్ టెక్నికల్, అగ్నివీర్ ట్రేడ్స్‌మెన్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, అగ్నివీర్‌గా సైన్యంలో రిక్రూట్‌మెంట్ కోసం మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కాకాణి నంబర్ 1 :ఎంఎల్ఏ సోమిరెడ్డి

(మొదటి పేజీ తరువాయి)
ఇన్ చార్జిలు, మాజీ ఎమ్మెల్యేలందరికీ నేను ఒక్క మాట చెబుతున్నాకాకాణి వాడే భాషనే మీపై వాడిస్తా,నేనైతే ఆ భాష మాట్లాడలేను.మా నాయకుల్లో ఎవరో ఒకరి చేత మాట్లాడిస్తామీ తల్లిదండ్రులను తిడతారుఆయన వాడేవంటిపదాలను వాడుతారు.అప్పుడు కూడా మీరు చప్పట్లు కొడతారా ఇటువంటి భాషతో మేము హ్యాపీ అని మీరు మెసేజ్ పెడతారా..ఇటువంటి భాష వాడండి అని అందరికీ చెబుతారా పబ్లిక్ లైఫ్ లో ఉండేటప్పుడు కొంచెమైనా సిగ్గుండాలిఒక పనికిమాలినోడ్ని, ఒక దోపిడీదారుడిని వెనకేసుకొస్తారా క్వార్ట్జ్ అక్రమ రవాణా చేస్తే తప్పుడు కేసు అని మాట్లాడుతారాకాకాణి సొంతమండలంపొదలకూరు సొంతూరు తోడేరు పక్కనే వరదపురం.అక్కడ పట్టపగలే భారీ దోపిడీ చేశారన్నారు.

మైనింగ్ లీజు లేకుండా 14 ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు, ఒక గోదాముతో పాటు మరో ట్రక్కులో ప్రమాదకర పేలుడు పదార్థాలు..వందల కోట్ల విలువైన క్వార్ట్జ్ అక్రమ తవ్వకం.ఇవన్నీ కాకాణికి తెలియదంటారా రెండు బస్సుల్లో హిజ్రాలు, మరో రెండు బస్సుల్లో రౌడీలు వచ్చిన సంగతి కూడా కాకాణికి తెలియదు...మీకు అసలే తెలియదుకాకాణి గోవర్ధన్ రెడ్డి ఒక బుద్ధిమంతుడు అని మీరందరూ చెబుతారా వదరాపురం రుస్తుం మైన్ లో అక్రమంగా తవ్విన క్వార్ట్జ్ ని తోడేరులో నిల్వ చేశారనే విచారణలో తేలింది. అప్పట్లో మంత్రి అయిన కాకాణి గోవర్ధన్ రెడ్డికి తోడేరులో క్వార్ట్జ్ అక్రమంగా నిల్వ చేసిన విషయం తెలియదని, ఆయన ఏ పాపం ఎరుగడని మీరు చెబుతున్నారు.అటువంటి వ్యక్తిని జిల్లా అధ్యక్షుడిగా ఎలా పెట్టుకున్నారు. అతన్ని ఆ స్థానంలో కూర్చోపెట్టుకున్నందుకు మీరు సిగ్గుతో తలదించుకోవాలినేను మగోణ్ణి, పోలీసు కేసులకు అదరను, బెదరను అన్న కాకాణి ఈ రోజు ఎక్కడికి పోయాడు తప్పు చేశాడు కాబట్టే పిరికి పందలా పారిపోయాడు. గతంలోనూ విదేశాల్లో నాకు ఆస్తులున్నాయని నకిలీ పత్రాలు సష్టించి ఊరు వదిలి ఉడాయించాడు.

రెండు నెలలు కనిపించకుండాపోయి సుప్రీంకోర్టుకు వెళ్లి కండిషన్ బెయిల్ తెచ్చుకున్నాడు. రోజూ నెల్లూరు రూరల్ పోలీసు స్టేషన్ కు వెళ్లి కానిస్టేబుల్ వద్ద రెండు నెలలు సంతకం పెట్టివచ్చాడు.కాకాణిని పట్టుకోవడం కోసం ఆరు పోలీసు బృందాలు పనిచేస్తున్నాయంట.ఎక్కడా కనిపించడం లేదంట. ఇటువంటి మోసగాళ్ల, తప్పులు చేసి పారిపోయే పిరికి పందలు, పట్టపగలు దోపిడీ చేసే దొంగల గురించి మీరు రోజుకొక స్టేట్మెంట్ ఇస్తారా మీకు దమ్ము ఉంటే కాకాణిని తీసుకొచ్చి పోలీసుల నోటీసులకు సమాధానం ఇప్పించండి..తప్పు చేయకపోతే వచ్చి సమాధానం చెప్పించండికాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన పాపాలకుఫలితంఅనుభవిస్తున్నాడు.కాకాణి గోవర్ధన్ రెడ్డి పారిపోవడంలో అత్యంత సమర్థులుఈ మాట ఎలా చెప్పగలుతున్నానంటే పంజాబ్ నేషనల్ బ్యాంకులో 13 వేల కోట్లు మోసం చేసిన మెహుల్ చోక్సీని బెల్జియంలో అరెస్ట్ చేశారుకాకాణి ఈ విద్య ఎక్కడ నేర్చుకున్నాడో..ఏ స్కూలులో ట్రైనింగ్ తీసుకున్నాడో, ఆయన ట్రైనర్, బ్యాక్ గ్రౌండ్ ఎవరో జగన్మోహన్ రెడ్డి అయినా అరెస్ట్ అయి జైలుకెళ్లాడుకాకాణి మాత్రం దొరకడంలేదు తప్పులు చేసి పారిపోవడంలో అత్యంత చాణక్యుడు, చాకచక్యం కలిగిన వాడు కాకాని గోవర్ధన్ రెడ్డి అలాంటి వ్యక్తి నెల్లూరు జిల్లా రాజకీయాల్లో ఉండటం మనందరి ఖర్మఅని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు.

రవ్వా శ్రీనివాసులుకి డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జాతీయ పురస్కారం

విశాలాంధ్ర-కందుకూరు: విజయవాడ సిద్ధార్థ కాలేజి ఆడిటోరియంలో జన సేవా సొసైటీ ఆధ్వర్యంలో డాక్టర్ .బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నాలుగు రాష్ట్రాల్లో నిస్వార్థంగా సమాజానికి సేవలు అందిస్తున్న సేవకులను గుర్తించి అవార్డులతో సన్మానించారు.మన కందుకూరు పట్టణానికి చెందిన శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న రవ్వా శ్రీనివాసులుకి ముఖ్య అతిథులుగా విజయవాడ ఎమ్మెల్యే వై ఎస్ సుజనాచౌదరి, కైకలూరు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసులుతో జాతీయ పురస్కారం అందుకున్నారు.ఈ సందర్భంగా కొంతమంది ప్రముఖులు రవ్వా శ్రీనివాసులుకు అభినందనలు తెలిపారు.

టౌన్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన షేక్.రైజాకు ముస్లిం ఐక్యవేదిక సన్మానం

విశాలాంధ్ర-కందుకూరు:కందుకూరు పట్టణంలోని సంతోష్ నగర్ కు చెందిన షేక్ జలీల్ కుమార్తె షేక్ రైజా ఇటీవల ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో పట్టణ మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక కందుకూరు శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి విద్యార్థిని అభినందించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గం అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, ఉర్దూ డి.ఐ, షేక్ హబీబుల్లా, ఖాజీ సయ్యద్, సయ్యద్ ఉస్మాన్, మొగల్ బేగ్, షేక్ నయీముల్లా, షేక్.ముజీబ్, జహంగీర్ మలాంగ్, అలంకార్, ఖాజా హుస్సేన్, జిలాని, ఉపాధ్యాయులు ఫయాజ్, రియాజ్, షేక్ మహబూబ్ బాషా, న్యాయవాది ముప్పవరపు కిషోర్, చనమాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యుయస్ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-కావలి :కావలి గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆ శాఖ కార్యాలయం ముందు డి.ఇ లీలా ప్రకాష్ మంగళవారం ప్రారంభించారు. ఇప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో మంచి నీటి సరఫరా కే పరిమితమైన తమ శాఖకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ వేసవి లో అవసరమైన చోట ప్రజల సౌకర్యార్థం చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించడంతో తొలి గా కార్యాలయం వద్ద ప్రజా కోసం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. నిత్యం ప్రజల రద్దీతో ఉండే ఈ ప్రాంతంలో ఇది అందరికీ ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ సిబ్బంది జయరామయ్య, వేణు,గిరి తదితరులు పాల్గొన్నారు.

కిరణ్‌కు జాతీయ ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర-ముత్తుకూరు :ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు బోధించే సహిత ఉపాధ్యాయుడిగా మండల కేంద్రంలోనీ ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కిరణ్ కుమార్ కు అంబేద్కర్ జాతీయ ప్రతిభా పురస్కారం దక్కింది. ఈ మేరకు కిరణ్ కుమార్ ఈ పురస్కారాన్ని మండల విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా మంగళవారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ కళాశాలలో సౌత్రాన్ ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ, ఎస్. పి. ఎల్. టీ. ఓ ప్రతినిధి నాగయ్య చేతులు మీదుగా అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. దీనిని స్థానిక ఎంఈఓ లు మధుసూదన్, హేమ సుందర్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంఆర్సి స్టాఫ్, మండల ఉపాధ్యాయులు, బంధువులు ఆయన అభినందించారు. కిరణ్ కుమార్ సుమారు 15 ఏళ్ల నుండి డిసైబుల్స్ విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఆయన ఎంతో కృషి చేశారు.

ప్రాథమిక పాఠశాలను తనిఖీచేసిన ఎంఈఓ

విశాలాంధ్ర-ఉదయగిరి :స్థానిక పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాధికారి తోట శ్రీనివాసులు తనిఖీ చేశారు పాఠశాల తనిఖీలో భాగంగా ఆయన విద్యార్థిని విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనమును తనిఖీ చేశారు అతిథి భోజనం కార్యక్రమంలో భాగంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఎస్టీ హుస్సేనీ (కలీం) కుమారుని పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బిరియాని చికెన్ ఫ్రై వడ అరటి పండ్లు అందజేశారు విశ్రాంత ఉపాధ్యాయులు కలీం ను ఆదర్శంగా తీసుకొని పాఠశాలలో విద్యార్థులకు తిథి భోజనం అందించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి నరసింహులు పాల్గొన్నారు.

సభ్యత్వ కార్డుల పంపిణీ కార్యక్రమం

విశాలాంధ్ర-కావలి :కావలి పట్టణ 34వ వార్డు నందు 72, 73వ బూత్‌లలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి,మాజీ ఏఎంసీ చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు చేతులమీదుగా సభ్యత్వ కార్డుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ ఉపాధ్యక్షులు ఉసా వెంకట్రావు, మాజీ కౌన్సిలర్ మారిశెట్టి రమేష్, వార్డు ప్రధాన కార్యదర్శి సుందర్ శ్రీనివాస్ 73వ బూత్ ఇంచార్జ్ రామయ్య, గూడూరు శ్రీనివాసులు, చేగు శ్రీనివాసులు, శివప్రసాద్, వార్డు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న ఎస్ఐ ఒట్టూరు శ్రీనివాసులు

విశాలాంధ్ర-కావలి :కావలి పట్టణం నివాసులు వృత్తి రీత్యా నెల్లూరులో సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఒట్టూరు శ్రీనివాసులు నేడు వారి తండ్రి కీ.శే ఒట్టూరు.మాలకొండయ్య 5వ వర్ధంతిని పురస్కరించుకుని కావలి విట్స్ కాలేజీలో ఎంసీఏ పూర్తి చేసుకోని తన ఒరిజినల్ సర్టిఫికెట్స్ తెచ్చుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న సాయి ప్రియకు సర్టిఫికెట్స్ ఇప్పించేందుకు తమ వంతుగా రూ.10,000 సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యులు ఎం వి ఎన్ ప్రసాద రావు, రిటైర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ ఎం చంద్రశేఖర్‌లు పాల్గొని సాయిప్రియకు నగదు అందజేశారు.ఈ సందర్భంగా ఎం వి ఎన్ ప్రసాద రావు,ఎం చంద్రశేఖర్లు ఎస్ఐను అభినందించారు. తన గురించి సురేంద్ర అన్న ద్వారా తెలుసుకున్న ఆ సంస్థ సభ్యులు బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ విట్స్ కాలేజీ యాజమాన్యంతో మాట్లాడి లక్ష రూపాయలు కట్టాల్సిన ఫీజును 40 వేలు కట్టి సర్టిఫికెట్స్ తీసుకొని వెళ్ళేలా మాట్లాడినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపారు. తన పరిస్థితిని గమనించిన సబ్ ఇన్స్పెక్టర్ ఒట్టూరు శ్రీనివాసులు తనకు 10వేల రూ ఆర్థిక సహాయాన్ని అందజేసినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఉన్నామని తెలిపారు.ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థకు ధన్యవాదాలు తెలుపుతూ ఉన్నానని చెప్పారు.

ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవం

విశాలాంధ్ర- గుడ్లూరు :మండలంలో తేట్టు సెక్టార్ లోని స్వర్ణజపురం, ఏలూరుపాడు గ్రామంలోని అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహార పక్షోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉలవపాడు ప్రాజెక్టు సి.డి.పి.ఓ.అరుణ పాల్గొన్నారు. గర్భవతులైన వారి ఇళ్లను సందర్శించి వారికి పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ అరుణ సూపర్వైజర్ కామేశ్వరి,గ్రామ సర్పంచ్ పి. అనిత, అంగన్వాడి కార్యకర్తలు జె.పద్మశ్రీ, ఎస్.ఈశ్వరమ్మ, గర్భవతులు, బాలింతలు, ఏలూరుపాడు అంగన్వాడీ కార్యకర్తలు ప్రసన్న, పి.తిరుపతమ్మ, మాలకొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-కలువాయి: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కలువాయిలోని బులగాకుల వెంకట నర్సారెడ్డి, హైస్కూల్‌లో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, కలువాయి సబ్ బ్రాంచ్ చైర్మన్ మరియు ఆల్ ఇండియా ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జి పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించరు, ఈ కార్యక్రమమునకు కలువాయి మండల యువత స్వచ్ఛందంగా హాజరై 52 యూనిట్ల బ్లడ్ నెల్లూరు రెడ్ క్రాస్ వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఓబులేసు, వీరేంద్ర కిరణ్,భార్గవ్. మండల జనసేన కార్యకర్తలు, ఏడిపిఎస్ కార్యకర్తలు,ఎయిమ్స్ కార్యకర్తలు, బిజెపి నాయకులు నాయుడు, దండు పెంచలయ్య (డిపి) పాల్గొన్నారు.

2 రోజుల్లో బోర్ ఆక్రమణ తొలగిస్తాం : ఇన్చార్జి ఎంపీడీవో యం.భవాని

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర-కలువాయి : విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో శనివారం దర్జాగా ప్రభుత్వ చేతి బోర్ ఆక్రమణ వార్త ప్రచురితం అవడంతో ఇన్చార్జి ఎంపీడీఓ స్పందిస్తూ 2 రోజుల్లో చేతి బోర్ ఆక్రమణ తొలగించి, వినియోగంలోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.

తడిచిన ధాన్యం కల్లాలను పరిశీలించిన అధికారులు

విశాలాంధ్ర ఎఫెక్ట్

విశాలాంధ్ర -కలువాయి : సోమవారం విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో అకాల వర్షం రైతుల పాలిటశాపం అనే వార్త ప్రచు రితం కావడంతో మండల వ్యవసాయ శాఖ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. తడిచిన ధాన్యం కల్లాలను పరిశీలించారు. తడిచిన ధాన్యాలును 17% తేమశాతం వచ్చేవరకు ఆర పెడితే కలువాయిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు చేస్తున్నట్లు మండల వ్యవసాయశాఖ అధికారి ప్రతాప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు టోపీలను బహుకరించిన కావలి శాసనసభ్యులు

విశాలాంధ్ర-కావలి :ఇంటింటికి ఎమ్మెల్యే సమస్య మీది పరిష్కారం నాది కార్యక్రమాన్ని ఎంతో అభిమానించి తనవంతుగా కావలి నియోజకవర్గ శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ప్రియ శిష్యుడు షేక్ అలహర్, ఇంటింటికి ఎమ్మెల్యే లోగోతో కూడిన టోపీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా కార్యకర్తలకు బహుకరించారు.

మాక్ డ్రిల్,అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా రెండవ రోజు మంగళవారం ఆర్టీసి డిపో లో, బస్టాండులో, మల్లమ్మ గుంట ప్రాంతంలో మాక్ డ్రిల్, అగ్ని ప్రమాదల పై అవగాహన కల్పించారు.వారికి కలిగిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం ప్రధాన రహదారి వెంట,మైక్ అనౌన్స్ మెంటు ద్వార అగ్ని ప్రమాదాలపై అవగాహన చేశారు. నివారణ మార్గాలను వివరించినట్లు ఫైర్ అధికారి వి. కుప్పయ్య తెలియజేసారు.

ఇసుక లారీ బోల్తా..డ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర -వరికుంటపాడు : మండలంలోని జడ దేవి సమీపంలో జాతీయ రహదారిపై తెల్లవారుజామున అదుపుతప్పి ఇసుక లారీ బోల్తా పడింది. ఆ సమయంలో ఎటువంటి వాహనాలు ఎదురుగా రానందువల్ల పెద్ద ప్రమాదం తప్పిందని స్థానికులు తెలిపారు. ఈ ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి.

పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి

విశాలాంధ్ర-కలువాయి :కలువాయి మండలంలోని పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కలువాయి ఎస్సై సుమన్ తెలిపారు, ప్రస్తుతం వేసవి సెలవులు వస్తున్న తరుణంలో, చిన్నారులు, యువకులు, కాలువలు, బావులు, గుంటలు వద్దకు ఈతకు వెళ్లే పరిస్థితులు ఉన్నట్లు, తల్లిదండ్రులు పిల్లల పట్ల, ఇటువంటి, ప్రమాద సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు, తీసుకోవాలన్నారు.

బహుజన నేతల పాటలు పోటీలలో రాపూరు స్థానికులు

విశాలాంధ్ర-రాపూరు: అల్ ఇండియా ఎస్సి, ఎస్టీ,బిసి, మైనారిటీ యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షులు దేగా రవి రాఘ వేంద్ర పర్యవేక్షణలో నెల్లూరు నగరంలోని అంబేద్కర్ భవన్లో జరిగిన బహుజన నాయకుల గురించి జరిగిన పాటల పోటీలలో గెలుపొందారు. పురుషులకు,మహిళకు వేర్వేరుగా నగదు బహుమతులను ప్రదానం చేశారు.అంబేద్కర్,జ్యోతి రావు పూలే, సావిత్రి బాయ్ పూలే, ఫాతిమా షేక్ మొదలగు నాయకుల పాటలు పాడారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఫోరం జాతీయ అధ్యక్షు లు దేగా రవి రాఘవేంద్ర , ఉపాధ్య క్షులు విజయ్ కుమార్,రాపూరు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వేసిపోగుల.హనుమంతయ్య,యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మజ రాపూరు స్థానికులు జిల్లా అధ్యక్షు రాలు సయ్యద్ ఆరిఫా అరుణమ్మ మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన టీడీపీ ముఖ్య నాయకులు

విశాలాంధ్ర - దగదర్తి : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి దగదర్తి మండలంలో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉన్న వింజం మురళీ మోహన్, వింజం కొండప నాయుడు, వింజం వెంకప నాయుడు, వింజం నారప నాయుడు, దొడ్డపనేని నరేంద్ర నాయుడు, కాట్రాయ పాడు టీడీపీ నాయకుడు తాళ్లూరి మోహన్ నాయుడు, తదితర ముఖ్య నేతలు మంగళవారం రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి ఆధ్వర్యంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. దగదర్తి మండల అభివృద్ధికి ఎమ్మెల్యే నాయకత్వంలో కలిసి పనిచేస్తామని తెలిపారు.

బహుభాషా సాహిత్య సంచిక ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: నెల్లూరీయులైన అంతర్జాతీయ కవి డాక్టర్ పెరుగు రామకృష్ణ చిరకాల స్వప్నం ప్రపంచ స్థాయిలో ఇక్కడ నుండి ఒక బహుభాషా సాహిత్య సంచిక రూపొం దించి విడుదల చేయాలన్న సంకల్పం ఈ ఉగాదికి సాకారం అయింది.విక్రమ సింహ పురి విశ్వవిద్యాలయం ఉపకుల పతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు మంగళవారం తన ఛాంబర్‌లో తొలి బహుభాషా సాహిత్య సంచిక సాహిత్యనిధి ఆవిష్కరించారు. తొలి ప్రతి ప్రముఖ కవి డాక్టర్ బండారు ప్రసాద మూర్తికి అందించారు.ఇందులో చండీఘర్, జైపూర్, హైదరాబాద్, చెన్నై, నగరాలకు చెందిన తమిళ, హిందీ, ఉర్దూ, ఆంగ్ల కవితలు గ్రీస్, ఉరుగ్వే దేశాల కవుల ఆంగ్ల అనువాద కవితలు ప్రచురించారు. పక్ష పత్రికగా ఇకపై క్రమం తప్పకుండా నెల్లూరు నుండి ఆన్ లైన్ లో ప్రపంచ, భారతీయ భాషల కవుల రచనలతో విశ్వ సాహిత్య వేదికగా ఉంటుందని సాహిత్య నిధి వ్యవస్థాపక ప్రధాన సంపాదకులు డాక్టర్ పెరుగు రామకృష్ణ తెలిపారు. భవిష్యతు లో సంచికలో యూనివర్సిటీ ఆంగ్లశాఖ భాగస్వామ్యం గురించి ఆలోచించ గలమని ఆచార్య శ్రీనివాసరావు సూచన ప్రాయంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో ప్రముఖ చిత్రకారుడు విశ్వ విద్యాలయ లోగో సృష్టి కర్త ఆరవ రవిబాబు పాల్గొన్నారు. అన్నిదేశాలకు వెళ్ళే ఈ సంచిక ఆవిష్కరణ చేసినందుకు సంపాదకులు డా పెరుగు రామకృష్ణ ధన్యవాదాలు చెప్పారు.

టిడిపి యాక్టివిస్ట్‌లపై చర్యలు తీసుకోవాలి : వైసీపీ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:టిడిపి యాక్టివిస్ట్‌లపై చర్యలు తీసుకోవాలని నెల్లూరు బాలాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ జన విభాగం అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఆశ్రిత్ రెడ్డి పోలీసులను కలిశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసిన టిడిపి సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లు సీమరాజా అలియాస్ చంద్రకాంత్ చౌదరి, యాష్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.గత ఐదేళ్ల వైసిపి పాలనలో జగన్మోహన్ రెడ్డి ప్రజలకు జనరంజక పాలన అందించారని జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కార్పొరేటర్ ఊటు కూరు నాగార్జున తెలిపారుఅయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి..వైసీపీ నాయకులు, కార్యకర్తల పై తప్పుడు కేసు బనాయించి వారిని ఇబ్బందులు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ఈ విషయంలో చర్యలు తీసుకోకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాల్లో పక్షోత్సవాలు

విశాలాంధ్ర-ముత్తుకూరు :మండలంలోని ముత్తుకూరు, పంటపాలెం, పిడత పోలూరు ఐసిడిఎస్ సెక్టర్ల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం పౌష్టికాహార పరోత్సవాల కార్యక్రమం జరిగింది. పంటపాలెం సెక్టర్ పరిధిలోని నారికేల్లపల్లి పంచాయతీలోని సుబ్బారెడ్డి పాలెం అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్ సుబ్బమ్మ మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో ఈ కార్యక్రమం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు మాధవి లత, సుమతి, కృష్ణమ్మ, ఆయమ్ములు, గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు. అలాగే పిడత పోలూరు సెక్టార్ పరిధిలోని బ్రహ్మదేవం గిరిజన కాలనీ అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పుట్టిన బిడ్డనుండి 1000 రోజుల సంరక్షణ అంశంపై గర్భవతులకు బాలింతలకు సూపర్వైజర్ మంజుల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు హరి కుమారి, రాజేశ్వరి, సుమలత, బాలింతలు గర్భవతులు పాల్గొన్నారు.

అకాల వర్షంతో రైతులు కుదేలు

విశాలాంధ్ర-కలువాయి : మంగళవారం సాయంత్రం ఈదురు గాలులతో కూడిన అకాల భారీ వర్షం పడింది. దీంతో మండలం లోని రైతులు కుదేలు పడ్డారు. రైతులు పండించిన వరి ధాన్యం కల్లాల్లో పోసి ఆరబెట్టుకొని ఉండగా ఒక్కసారిగా వర్షం పడడంతో అటు ధాన్యంతో పాటు, ఇటు మామిడి, నిమ్మ రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు, అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు. ఇదిఇలా వుండగా పలు గ్రామాల్లో విద్యుత్ కూడా తీవ్ర అంతరాయం ఏర్పడింది.

సమయపాలన పాటించని సచివాలయం సిబ్బంది..!

ఎమ్మెల్యే తనిఖీ చేసినా తీరుమారని వైనం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : వలేటివారిపాలెం మండలంలోని పోకూరు సచివాలయంలో ఎంఎల్‌హెచ్‌పీ తప్ప మిగతా సచివాల యం సిబ్బంది సమయపాలనపాటించక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నిబంధనల ప్రకారం సచివాలయం సిబ్బంది ఉదయం 10 గంటలకు విధులకు హాజరు అవ్వాల్చి ఉంది.సాయంత్రం 5 గంటలవరకు అక్కడే ఉండి విధులు నిర్వర్తించాల్చి ఉంటుంది.కాని పోకూరు సచివాలయం సిబ్బంది మాత్రం తమకు ప్రభుత్వం నిబంధనలు ఏ మాత్రం పట్టనట్లు వ్యవహారిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉదయం 10 గంటలకు రావాల్చిన సచివాలయం సిబ్బంది 11 గంటలైనా సచివాలయం నకు రావడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు.
ఎమ్మెల్యే తనిఖీ చేసినా తీరుమారని సచివాలయం సిబ్బంది.
ఇటీవల పోకూరు సచివాలయం ను స్థానికశాసనసభ్యులు ఇం టూరి నాగేశ్వరరావు, అధికారులతో కలిసి పోకూరు సచివాలయం ను తనిఖీ చేసి విధులకు రాని సిబ్బంది ని గుర్తించి సచివాల యంలో సిబ్బంది అందుబాటులో లేకపోవడానికి వివరణ ఇవ్వాలని ఎంపిడిఓ షోకాజ్ నోటీసు జారీ చేశారు అయినా సిబ్బంది తీరు మారలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సచివాలయం సిబ్బంది సమయానికి సచివాలయం వచ్చి ప్రజలకు సేవచేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విచారించి చర్యలు తీసుకుంటా.ఎంపిడిఓ

పోకూరు సచివాలయం సిబ్బంది సమయపాలన పాటించక పోవడంతో ప్రజలు సచివాలయం దగ్గర ఇబ్బందులు పడుతున్నా రని ఎంపిడిఓ నరేంద్ర దేవ్‌ను విశాలాంధ్ర విలేకరి వివరణ కోరగా స్పందించిన ఎంపిడిఓ విచారించి చర్యలు తీసుకుంటానని తెలియజేశారు.

స్వశానాన్ని శుభ్రం చేయించిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర-వలెటివారిపాలెం : మండలంలోని పోకూరు సచి వాలయం వెనుక వైపు ఉన్న స్వశానం పెద్ద పెద్ద చిల్లచెట్లు, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా ఉండి పాములు చేరి సచివాలయం వచ్చే ప్రజలకు, అటు వైపుగా పొలాలకు పోతున్న ప్రజలు భయంతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిని గమనించిన గ్రామ టీడీపీ నాయకులు నవులూరి సుబ్బా నాయుడు, బొల్లినేని నరసింహం ప్రజల కోరిక మేరకు జేసీబీతో శుభ్రం చేయించారు.గ్రామస్తుల ఇబ్బందులు గుర్తించి స్వశానంను శుభ్రం చేయించడంతో గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

అగ్ని ప్రమాదాలపై ప్రజలకు సూచనలు

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు, అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా రెండవ రోజు కేసరిగుంట కాలనీ లో అవగాహన కార్యక్రమం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమానికి కాలనీ ప్రెసిడెంట్ నారాయణమ్మ ముఖ్య అతిథి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ కేంద్ర కేంద్రాలయ అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అప్రమత్తంగా ఉండాలని గృహనీలు ఇండ్లలో ఎల్పిజి గ్యాస్ ఉపయోగిం చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలను తెలియజేశారు. వంట చేయనప్పుడు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. ఇళ్లలో జరిగే ఎలక్ట్రికల్ ఫైర్స్ గురించి అవగాహన కల్పించారు. ఆర్టీసీ బస్టాండ్‌లో కరపత్రాలను పంపిణీ చేశారు.

మంద కిరణ్ కుమార్ జన్మదిన సందర్భంగా రక్తదానం

విశాలాంధ్ర-కావలి :భారతీయ జనతా పార్టీ కావలి పట్టణ శాఖ ఆధ్వ ర్యంలో కావలి ఒకటో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ జన్మదిన సందర్భంగా కావలి రెడ్ క్రాస్ భవనంలో రక్తదానం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా టెలికం అడ్వైజర్ కమిటీ సభ్యులు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కావలి ఒకటవ పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ కుమార్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. రక్తదానం చేసిన తోటి కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డాకారపు రవి ప్రకాష్, దేవాండ్ల రాకేష్, గుడిపల్లి ప్రసన్న కుమార్, కోడూరు మురళీ కృష్ణ, తూమాటి తిరుపతి స్వామి, షేక్ మస్తాన్ భాష, మేదరమెట్ల మణి దీప్, జలదంకి ఎంపీటీసీ కుట్టుబోయిన మాధవరావు, వల్లెపు తిరు పతయ్య, రాము యాదవ్, నెల్లూరు సుభాష్ పాల్గొన్నారు.

చంద్రబాబు జన్మదినం సందర్భంగా షటిల్ టోర్నమెంట్

విశాలాంధ్ర-కావలి:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు జన్మదిన పురస్కరించుకొని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సూచన మేరకు దేవరకొండ శ్రీనివాస్, వారి మిత్ర బృందం ఆధ్వర్యంలో ఈనెల 18వ తేదీన కావలి నియోజకవర్గం పరిధిలో షటిల్ టోర్న మెంట్ నిర్వహించనున్నారు. జవహర్ భారత కళాశాల ప్రాంగణంలో ఉన్నటువంటి షటిల్ కోర్టు ప్రాంగణంలో ఈ క్రీడలు పోటీలు జరుగు చున్నవి. ఈ కార్యక్రమానికి కావలి నియోజకవర్గం టీడీపీ శ్రేణులు అందరు హాజరై ప్రారంభించుకుందామని తెలియజేశారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-కావలి : ఇంటర్ ఫలితాలలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి కావలి కీర్తి ప్రతిష్టలను పెంచిన శ్రీ చైతన్య జూనియర్ కాలేజీ విద్యార్థులను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అభినందించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు మంగళ వారం ఎమ్మెల్యేను వారి కార్యాలయంలో కలిశారు. విద్యార్థు లను ఆయన అభినందించారు. ఇష్టమైన కోర్సు తీసుకొని నచ్చిన వృత్తి ఉద్యోగాలలో రాణించాలని వారిని అశీర్వదించారు. విద్యార్థు లకు పలు సూచనలు చేశారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషి చేసిన కాలేజీ అధ్యాపకులను, యాజమాన్యాన్ని అభినందించారు.

మట్టి నమూనాల సేకరణ

విశాలాంధ్ర -కలువాయి:వ్యవసాయ సహాయకులు నెలవారి సమావేశంలో భాగంగా మట్టి నమూనాలకి సంబంధించి క్యూఆర్ కోడ్స్, మట్టి సేకరించు ప్లాస్టిక్ కవర్లు, మట్టి సేకరణ విధానంపై వ్యవసాయ సహాయకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మండలానికి 704 శాంపిల్స్ కేటాయించడం జరిగినట్లు వ్యవసాయ శాఖ అధికారి వి, ప్రతాప్ తెలిపారు.